01ATP18F.qxd:01ATP18F.qxd 19/06/26 11:09 PM Page 1


# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 19 జూన్ 2026 పేజీలు : 04


## ఈనెల 25 న టి.బి . డామ్ కొత్తగేట్లు ప్రారంభం

### ప్రారంభోత్సవానికి రానున్న కేంద్ర మంత్రులు, సీఎంలు

అనంతపురం, జూన్ 18, (ప్రభాత వార్త బ్యూరో)

ఆంధ్ర ,కర్ణాటక ,తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు అయినా తుంగభద్ర జలాశయం కు నూతనంగా బిగించిన 33 గేట్లను ఈనెల 25వ తేదీన అధికారికంగా ప్రారంభించేందుకు టీబీ డ్యాం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు రూ.50.6 కోట్ల రూపాయల ఖర్చుతో 33 కొత్త క్రస్ గేట్ల అమరిక, గొలుసుల బిగింపు పనులు తుది దశకు చేరుకున్నాయి. కేంద్ర జలశక్తి కమిషన్ మంత్రితోపాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో ఈనెల 25న కొత్త గేట్ల ప్రారంభోత్సవం జరగ నుంది. ఇందులో భాగంగా ఈ జలాశయం పరిసరాలను అందంగా అలంకరి స్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పటేల్ పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డీసీ ఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు,తదితర కర్ణాటక ,తెలంగాణ, ఆంధ్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు , సీనియర్ అధికారులు హాజరు కానున్నారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయం వద్ద క్రస్ట్ గేట్లకు గొలుసులను బిగిస్తున్నారు. ఈ చారిత్రా త్మక కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు.గొలుసుల అమరిక పనులు దాదాపు పూర్తి తుంగభద్ర డ్యాంలోని కొత్త 33 క్రస్లకు కొత్త గొలుసులను అమర్చే పని దాదాపుగా పూర్తయింది. ఇందులో భాగంగా ప్రముఖుల రాక కోసం హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం సీనియర్ అధికారులు, వీవీఐపీలు, వివిధ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మిగతా 4 లో...

## ఆరోగ్యమే మహాభాగ్యం

- యోగా వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం సాధ్యం
- రాష్ట్ర వ్యాప్తంగా 50 ప్రాంతాల్లో యోగాంధ్ర 2026 కార్యక్రమాలు చేపడుతున్నారు - జిల్లా కలెక్టర్ ఆనంద్

యోగాసనాలు చేయిస్తున్న మాస్టార్లు ,యోగాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆనంద్, తదితరులు

తాడిపత్రిఅర్బన్, జూన్ 18 ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యమని, యోగా వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా గురువారం తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేశారు. యోగా మాస్టార్లు డాక్టర్ ఏ.మురళీకృష్ణ, రవిప్రసాద్, గోవిందరెడ్డి, మమతా కర్నూలు, ఎం.రాజశేఖర్‌రెడ్డి, తిప్పయ్యలు హాజరైన జిల్లా కలెక్టర్ ఆనంద్, తాడిపత్రిమార్కెట్ యార్డు చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి, అధికారుల చేత యోగాసనాలు చేయించి అందరిలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 50ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అరకు, గండికోట ప్రాంతాలు మాత్రమే అందరికీ గుర్తుకు వస్తాయని తాడిపత్రి లాంటి ప్రాచీన దేవాలయాలు ఉన్నప్రాంతాలు 200 కిలోమీటర్ల వరకు మాత్రమే ప్రజలకు తెలుస్తాయని వాటి ప్రాముఖ్యత అన్ని ప్రాంతాలకు తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలను తాడిపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గుత్తి కోట వద్ద కూడా ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు యోగ, ప్రాణాయామం చేయడంవల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందన్నారు. అలాగే రోగాలు దరిచేరకుండా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రాల వరకు ప్రతి ఒక్కరూ యోగ ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించేలా కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్డీఓ రామ్మోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్యనాయక్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ తిరుపతినాయుడు, సివిల్‌సప్లై డిఎంరమేష్‌రెడ్డి, ద్వామాపిడి సలీం బాష, తాడిపత్రి మున్సిపల్‌కమిషనర్ శివరామకృష్ణ, తహశీల్దార్ రవిచంద్ర, ఎంపిడిఓ చలపతి, డిఈ రాంప్రసాద్‌రెడ్డి, ఏఈలు నాగేంద్ర, తేజ, ఏక్నాథ్, ఎంఈఓలు నాగరాజు, రామ గోవిందరెడ్డి, ఆలయ ఇఒ రామాంజనేయులు, అధికారులు, అనధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు అనంతలో రెండేళ్ల పాలన విజయోత్సవ సభ

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు , దిశా నిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్, కాల్వ శ్రీనివాసులు

అనంతపురం క్రైమ్ జూన్ 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో రేపు కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనపై విజయోత్సవ సభ నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఇప్పటికే టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఆ పార్టీ శ్రేణులు తమ వాహనాలకు పార్టీ జెండాలు కట్టుకొని నూతన ఉత్సాహంగా ముందుకు దూసుకెళ్తున్నారు. నగరం అంతా పసుపుపచ్చమయం అయింది. ఎక్కడ చూసినా నాయకుల ఫ్లెక్సీలు టిడిపి జెండాలు ఎగురవేశారు. విలాదిమందిగా తల్లి వస్తున్న ఈ విజువల్స్ సభ సభకు ఏర్పాటు పూర్తి చేశారు. 4 పట్టిన సీఐ మస్తాన్ ఆధ్వర్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహం నెలకొంది. కూటమి మిగతా 4 లో...

## కూటమి పాలనపై...రెండేళ్ల కే "ఛీ" దరిస్తున్నారు

- బెల్లాలచెరువులో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం...ఉషశ్రీచరణ్‌కు గజమాలతో మహిళలు ఘనస్వాగతం
- ఓటు మన వాక్కు...సర్ జాబితాపై చురుగ్గా దృష్టి పెట్టండి
- ప్రజలను పలకరిస్తూ గడప గడప తిరిగిన....మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

ఉషశ్రీచరణ్‌ను గజమాలతో సన్మానిస్తున్న మహిళలు

సర్ పై అవగాహన కల్పిస్తున్న ఉషశ్రీచరణ్

గోరంట్ల, జూన్ 18 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని పాలసముద్రం పంచాయతీ బెల్లాలచెరువు గ్రామంలో గురువారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాఫీ విత్ కేడర్ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, యువజన విభాగం మండల అధ్యక్షులు సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల రమణారెడ్డి, మాజీ ఉపసర్పంచు రాజారెడ్డి, మాజీ ఎంపీపీ ఫక్రుద్దీన్, ఆర్.వెంకటరెడ్డి, ముసలిరెడ్డి, తదితరులు పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు ఉషశ్రీ చరణ్ బెల్లాలచెరువు గ్రామంలోకి ప్రవేశించగానే స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలుకుతూ గజమాలతో సన్మానిస్తూ ఆహ్వానించారు. అనంతరం ఆమె గడప గడపకు వెళ్లి, జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాడని, ఎప్పుడు ప్రజలు శ్రేయస్సు కోరే జన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలకు గుర్తు చేశారు. రైతులకు ప్రతి ఏడాది రైతు భరోసాతో పాటు పంట బీమా ఇస్తూ రైతులకు భరోసా నిలబడ్డ ఏకైక నాయకుడు జగనన్న అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలు మిగతా 4 లో...

## దేశానికి ప్రధాని.. ఏపికి బాబు, పవన్ కళ్యాణ్‌లు ఆదర్శం

- 80 లక్షల ఆలయ ఆధాయాన్ని 20 కోట్లకు పెంచాం - బృగతీర్థం నిర్మాణ పనుల్లో అక్రమాలకు చోటు లేదు
- ఆలయంపై ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయడం తగదు
- రెండేళ్ల సుపరిపాలన, సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జూన్ 18 ప్రభాతవార్త

ఆర్థికంగా ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్న ఆలోచన విధానంతో దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఆదర్శమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మండలంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో రెండేళ్ల సుపరిపాలన సంక్షేమం-అభివృద్ధి విజయోత్సవ సభను

పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, టిడిపి నాయకులు

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. రాజకీయ జీవితంలో ఎదురయ్యే ఎటువంటి సవాళ్లనైనా ధైర్యంగా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. పని చేసే నాయకులకు ఆరోపణలు, విమర్శలు సహజమని వాటిని అదిగమిస్తూ ముందుకు పోతున్నామన్నారు. ప్రజా జీవితంలో ఎదగాలంటే కష్టపడే తత్వం, సేవా భావం ముఖ్యమన్నారు. కార్యకర్తల స్థాయి నుంచి నాయకుడి స్థాయికి ఎదగాలంటే ఎన్నో ఒడి దుడుకులు ఎదురవుతారని, అంత సులభం కాదని, నిరంతర శ్రమ, ప్రజలతో మమేకం కావడం ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. గ్రామీణ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు నాయకత్వ బాధ్యతలు రావడం సాధారణ విషయం కాదని, అది పెద్దలిచ్చిన గొప్ప అవకాశంగా భావించి ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు తన స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయాలని సూచించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ అవలంభిస్తున్న విధానాల వల్ల దేశం ప్రపంచ స్థాయిలో అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడుస్తోందన్నారు. అదే విధంగా సంక్షేమం, బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపి పార్టీలో అంతే స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగించడం ఏపికి గర్వకారణం అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఏపీలో రాజకీయ మార్పుకు సహకరించారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధాని, ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. కదిరిలో ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం అయిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంపై కొందరు నేతలు ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయడం దౌర్భాగ్యమన్నారు. రూ.80లక్షలు ఉన్న ఆలయ ఆదాయాన్ని 20 కోట్ల రూపాయలకు తీసుకొచ్చామని, రూ.50 కోట్లు వచ్చే వరకు కృషి చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కోణేరు పనులకు స్వామివారి డబ్బును వినియోగిస్తే వ్యతిరేకించామన్నారు. బృగ తీర్థం పనులు ఎలాంటి అక్రమాలు జరగలేదని కొందరు పని కట్టుకుని ఆరోపణలు చేయడంపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లోపు స్వామివారి తిరువీధులు వెడల్పు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. కొంత మంది చేసే తప్పుడు ప్రచారాల వల్ల అపోహలకు గురికాకుండా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సేవ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, బిజెపి రాష్ట్ర నాయకులు వంశీ, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వాల్మీకి విద్యా సంస్థల డైరెక్టర్, టిడిపి నాయకులు పవన్ కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డిలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

02ATP27.qxd:02ATP27.qxd 19/06/26 10:38 PM Page 1



# ప్రతి గ్రామంలోనూ చెట్లు నాటాలి

**హిందూపురం టౌన్ జూన్ 18 ప్రభాతవార్త**

సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

హిందూపురం మండలంలోని ప్రతి గ్రామంలోనూ విరివిగా మొక్కలు నాటాలి అని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ వీరయ్య తెలిపారు. గురువారం హిందూపురం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో పచ్చదనమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆ దిశగా ఆయా గ్రామాలలో అందరూ మొక్కలు నాటాలని సూచించారు. గ్రామాలలో మొక్కలు నాటడం వలన పచ్చదనంతో పాటు మంచి వాతావరణం తయారవుతుందని తద్వారా గ్రామాలు ఆహ్లాదకరంగా మారతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# గొలుసు మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దాడులు

**ముగ్గురిపై కేసులు నమోదు.. 26 మద్యం సీసాల స్వాధీనం**

మద్యం దుకాణంలో తనిఖీలు చేపడుతున్న ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్

**కంబదూరు, జూన్ 18 , ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్, అనంతపురం ఎక్సైజ్ జిల్లా అధికారి రామమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కంబదూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.వివిధ గ్రామాల్లో గొలుసు దుకాణాల్లో నిర్వహించిన దాడుల్లో శెట్టూరు మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద నుంచి 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.అంతే కాకుండా కంబదూరు మండలం రాళ్లపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి 19 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు.మొత్తంగా ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు 26 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కంబదూరు స్టేషన్ పరిధిలోని లైసెన్సు పొందిన మద్యం దుకాణాలను కూడా తనిఖీ చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా ఎటువంటి కేసులు నమోదు కాలేదని అధికారులు వెల్లడించారు. అక్రమ మద్యం విక్రయాలు, నిల్వలు లేదా ఇతర ఎక్సైజ్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారం ఉంటే సమీప ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది బాబ్జి, దుర్గతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ పై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

**బ్రహ్మసముద్రం జూన్ 17 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండల పరిషత్ కార్యాలయం నందు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ 202627 ఆర్థిక సంవత్సరం సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏకాంబరేశ్వరయ్య, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యోగేష్ డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి యస్ డ బ్లయుయస్ సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం, జరిగింది, ఈ కార్యక్రమంలో అందరూ పంచాయతీ అభివృద్ధి అధికారులు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది.

# వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన

**రాయదుర్గం జూన్ 18 ప్రభాతవార్త**

అవగాహన కల్పిస్తున్న ఫోరం నాయకులు

రాయదుర్గం పట్టణం నందు ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాయల సీమ రీజినల్ చైర్మెన్ యస్.సి. యస్.టి. విజిలేన్స్ అండ్ మోనిటరింగ్ కమిటి సభ్యుడు బోమ్మిశెట్టి వెంకట రమణ (బాబు) ఆధ్వర్యంలో" వినియోగదారుల రక్షణ చట్టం పై నిర్వహించిన కార్యక్రమంలో" వస్తు వినియోగంలో లోపాలు తెలిస్తే వినియోగదారుల ఫోరంకు ఫిర్యాదు చేయాలని ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ బాబు వినియోగదారులకు సూచించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ప్రతి పౌరుడు నిత్యం అనేక వస్తువులను వినియోగిస్తున్నారని అట్టి వస్తువులలో నాణ్యత లోపం కాలం చెల్లిన వస్తువులు ఏదో ఒక సందర్భంలో మోసపోతున్నామని అలా తెలిసినట్లయితే వినియోగదారుల ఫోరంకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆర్టికల్ 39 ఏ ప్రకారం లోకదాలత్ నుండి సత్వర న్యాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు నిత్యం, అనేక వస్తువులను, వినియోగిస్తున్నామని, అట్టి వస్తువులలో" నాణ్యత లోపం, వచ్చినా" వారంటీ అమలు పర్చక పోయినా" వినియోగదారుల మైన మనం ఏదో ఒక సందర్భంలో మోసపోతున్నామని, మనం ఉదయం వినియోగించే పేస్టు నుండి రాత్రి దోమల చక్రం వరకు మనం ఎన్నో వస్తువులు కోనుగోలు చేసినవి నాణ్యత లోపం వచ్చిన ఏడల, జిల్లా వినియోగ దారుల పోరం నందు ఫిర్యాదు చేసిన ఏడల పౌరులు న్యాయబద్ధగా" నష్టపరిహారం, రక్షణ, పొందడంతో పాటుగా, కంపెనీ యాజమాన్యలు, మంచి నాణ్యత కలిగిన వస్తు సామగ్రి తయారీ చెయ్యుటకు వినియోగదారుల పోరం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో" ఆర్గనైజేషన్ రాయలసీమ కమిటీ సభ్యులు, షేక్ అబ్దుల్లా, కృష్ణా రెడ్డి, హిమ్రాన్, శంకరప్ప, ఏలూరు జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ గోపే రాజు కోటేశ్వరరావు, విజయనగరం జిల్లా మహిళా చైర్మెన్ లెంకా రాణి కుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యశ్వంత్ కుమార్, అయ్యంకి ప్రేమ్ నరసింహన్, లక్ష్మి, దేవరపల్లి గోపాల్, పలువురు స్థానిక సమాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయమే రైతుకు భవిష్యత్

**భరోసా కేంద్ర బచావో అభియాన్‌లో రైతులకు అవగాహన కల్పించిన నిపుణులు**

సమావేశంలో ప్రసంగిస్తున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజ్

**కళ్యాణదుర్గం, జూన్ 18 ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం, కళ్యాణదుర్గంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో "కేత్ బచావో అభియాన్" కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా నాయకుడు శ్రీ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విస్తరణ విభాగం

సేంద్రియ వ్యవసాయంపై ప్రసంగిస్తున్న బిజెపి కిసాన్ మోర్చా నాయకులు ఆంజనేయులు

శాస్త్రవేత్త డాక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు పొలం సంరక్షణ, మిశ్రమ పంటల సాగు, జీవన ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలను రైతులు అవలంబించాలని పిలుపు నిచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కిసాన్ మోర్చా నాయకుడు ఆంజనేయులు మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలని రైతులకు సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యుడు ఆంజనేయులు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఎం. దేవరాజు, ఎస్ఆర్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు బి. మల్లారెడ్డి, కంబదూరు, సెట్టూరు మండలాల పార్టీ నాయకులు రైతులను ఉద్దేశించి ఆధునిక, ప్రకృతి ఆధారిత సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ శివశంకర్ మాట్లాడుతూ చీడపీడల నివారణకు ఉపయోగపడే వివిధ రకాల సహజ కషాయాల తయారీ విధానాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. మల్లికార్జున (వ్యవసాయ విభాగం), డాక్టర్ వి. యుగంధర్ (ఉద్యాన విభాగం), డాక్టర్ ఎం. హరిణి (పశువైద్య విభాగం) రైతులకు పంటల నిర్వహణ, ఉద్యాన పంటల సాగు, పశుసంవర్ధక రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, రైతు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# విట్‌కు ఎంపికైన కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**కనేకల్, జూన్ 18 ప్రభాతవార్త:**

విట్‌కు ఎంపికైన విద్యార్థులు

వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) అమరావతి క్యాంపస్‌లో ఉచిత విద్యకు కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. గంగవరం గౌస్ కుమార్తె ఉమ్మి హనీ, హనుమేష్ కుమారుడు ఈ. గోపీచంద్ ఈ ఘనత సాధించారు.విట్ విద్యాసంస్థ ప్రతి సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తోంది. 2026 మార్చిలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటుతూ అనంతపురం జిల్లాలో ప్రథమ స్థానం సాధించారు. ఈ ఇద్దరు విద్యార్థులు 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు.కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి రెండోసారి విద్యార్థులు విట్‌కు ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. విద్యార్థుల విజయానికి అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల సహకారం కారణమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# 'సర్' ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-ఆమిద్యాలలో పరిశీలించిన తహశీల్దార్ పి.జి.అరుణ**

**ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త**

సర్ ఇంటింటి సరేవను పరిశీలించి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందిస్తున్న తహశీల్దార్ పి.జి.అరుణ, చిత్రంలో ఈడీటీ వరప్రసాద్ ఉన్నారు

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2027లో భాగంగా జరుగుతున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించి ఓటర్లందరికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలని మండల తహశీల్దార్ పి.జి.అరుణ బీఎల్‌వోలకు సూచించారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో పర్యటించిన ఆమె పోలింగ్ స్టేషన్లు 164, 165, 167, 170 పరిధిలోని ఇంటింటి సర్వేలో పాల్గొని ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించారు. బీఎల్‌వోల వెంట రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు వెళ్లాలని సర్వే పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నేడు హేమావతిలో యోగా తరగతులు

**అమరాపురం జూన్ 18 ప్రభాతవార్త**

ఎంపీడీవో రామారావు

మండల పరిధి లోని హేమావతి గ్రామం నందు పవిత్ర పుణ్యక్షేత్ర మైన సిద్దేశ్వర స్వామి దేవాలయ ఆవరణమునందు శుక్రవారం యోగ తరగతులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. ఉదయం యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా ఆరుగంటల30 నిమిషాలకు నిర్వహించే ఈ తరగతులకు మండల అధ్యక్షులు, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ఉపాధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# శ్రీనిధి లోన్ లేనట్టేనా?

**- కట్టని వారిని చూపి కట్టినవారికి ఎగనామం**

**- శ్రీ శక్తి ఆశయానికి బీటలు - అధికారుల నిర్లక్ష్యమే కారణమా**

**మహిళలు లక్షాధికారులు చేస్తామన్నమాట నీటి ముటేనా...!**

**కనేకల్లు జూన్ 18 ప్రభాత వార్త**

కనేకల్ డ్వాక్రా మహిళా సంఘాల మహిళలకు ఇక శ్రీ శక్తి రుణాలు అందని ద్రాక్ష లాగా తయారయింది. ప్రతి నెల సక్రమంగా కట్టిన వారికి కూడా రుణాలు ఇవ్వకుండా రుణాలు ఇవ్వలేదని స్త్రీ శక్తి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలు ఆవేదన వ్యక్తపరిచారు. మే నెలలో నెలాఖరులోపు శ్రీ శక్తి రుణాలను మహిళా సంఘాల మహిళలకు ఇచ్చే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించిన పట్టించుకోని అధికారులు. వీటికి తోడు వెలుగు కార్యాలయంలో సిబ్బంది సక్రమంగా రాకపోవడం సమావేశాలు సక్రమంగా నడపకపోవడం మహిళలకు రికవరీ పై అవగాహన కల్పించడంలో కనేకల్ వెలుగు సిబ్బంది పూర్తిగా విఫలం చెందినట్లు అర్థమవుతుంది. డ్వాక్రా సంఘాల కు లోన్ ఇప్పించినందుకు వెలుగు సిబ్బంది ఒక్కో మహిళా సంఘాల ద్వారా పదివేల వరకు మామూలు దండుకున్నట్లు పలువురు మహిళలు వాపోయారు. బహిరంగంగా డ్వాక్రా సంఘాలతో వేలకు వేలు డబ్బులు దండుకుంటున్న వెలుగు మండల ఉన్నత అధికారి చూచి చూడనట్లు వ్యవహరించడంపై పై అధికారులు కూడా వాటాలు ముట్టినట్లు వ్యక్తమౌతుంది. సమావేశాలలో పేరిట డబ్బులు దండకున్నట్లు అర్థమవుతుంది. ఒక్కో డ్వాక్రా సంఘాల నుండి రుణం మంజూరు కొరకు పదివేల రూపాయలు తీసుకుంటున్నారని సమాచారం ఇలాగ ఏడాదికి లక్షల రూపాయలలో మహిళల నుండి దండుకుంటున్నారు. మహిళలను లక్షాధికారులు చేయాలని ప్రభుత్వం ఎన్నో విధాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన వెలుగు కార్యాలయంలో జరిగే అవినీతితో మహిళలను లక్షాధికారిలను చేయాలని ప్రభుత్వ ఆశయానికి సిబ్బంది తూట్ల పొడుస్తున్నారు. వెలుగు సిబ్బంది శ్రీ శక్తి రుణాలు రికవరీ లో పట్టించుకోకపోవడం వలన కనేకల్లు లో శ్రీ శక్తి రుణాలు గతంలో పెండింగ్ ఉన్న రుణాలు వసూలు చేస్తేనే కొత్త రుణాలు ఇస్తామని జిల్లా అధికారులు తెలిపినట్లు సమాచారం ఇదే నిజమైతే వెలుగు సిబ్బంది శ్రీ శక్తి బకాయిలను రికవరీ చేసేది ఎప్పుడు కొత్తగా శ్రీ శక్తి రుణాలు ఇచ్చేది ఎప్పుడు అని మహిళలు ఆవేదన వ్యక్తపరిచారు ఏపిఎం ఆంజనేయులు వివరణ కోరగా : కనేకల్ మండలంలో కొన్ని గ్రామాల్లో శ్రీ శక్తి రుణాలు తీసుకున్న మహిళలు రీపేమెంట్ సరిగా చేయలేదని రీపేమెంట్ అయ్యేంతవరకు కొత్త రుణాలు ఇచ్చేందుకు జిల్లా అధికారులు సుముఖంగా లేరని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అంతరిక్ష విద్యను దగ్గర చేస్తున్న ట్రస్ట్

**మనేగారు శర్మాస్ వలి**

**కనేకల్, జూన్ 18: ప్రభాతవార్త**

కనేకల్‌కు చెందిన విస్తార విద్యానిధి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మనేగారు శర్మాస్ వలి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న స్పేస్ ట్యూటర్ ప్రోగ్రామ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా విద్య నిధి ఎడ్యుకేషన్ ట్రస్ట్ సీఈవో శర్మస్ వలి మాట్లాడుతూ. ఈ భాగస్వామ్యం ద్వారా గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానం, శాస్త్రీయ ఆలోచనా విధానం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల అనంతపురం జిల్లాలోని 30 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న విస్తార విద్యానిధి ట్రస్ట్, విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా పాఠశాలల్లో స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీస్, సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు అంతరిక్ష శాస్త్రానికి సంబంధించిన అంశాలపై శిక్షణ అందించనున్నామన్నారు. అంతరిక్షవిద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థుల కు చేరువ చేయడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించి, శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తిని కలిగించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా అనంతపురం జిల్లా విద్యార్థులకు జాతీయ స్థాయి అంతరిక్ష విద్యా కార్యక్రమాలపై అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్‌లో సైన్స్, టెక్నాలజీ మరియు పరిశోధన రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం లభించనుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కనేకల్ కి చెందిన మనేగారు శర్మాసలి ఇస్రో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహిస్తున్న స్పేస్ ట్యూటర్ ప్రోగ్రాంలో భాగస్వామ్యం అయినందుకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఎరువుల దుకాణాలలో అధికారుల విస్తృత తనిఖీలు

**అక్రమ మందుల విక్రయాలను నిలిపివేసిన వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్**

**అనుమతులు లేని అక్రమ మందుల విక్రయాలను నిలిపివేసిన అధికారులు**

**కళ్యాణదుర్గం రూరల్ జూన్ 18 ప్రభాతవార్త**

పట్టణంలో వివిధ ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ గురువారం విస్తృత తనిఖీలను నిర్వహించారు ఈ సందర్భంగా అనుమతులు లేని ఎరువులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు ఆయన వివరాల మేరకు పట్టణంలోని వివిధ ఎరువుల దుకాణాలలో అనుమతి నిషేధించబడిన ప్యారా క్వాటర్ డై క్లోరైడ్ అను గడ్డి మందును విక్రయాలు జరుపుతున్నట్టుగా సమాచారము మేరకు పలు దుకాణాలు సోదా చేశామని ఇందులో భాగంగా ఎస్ఎల్వీ ట్రేడర్స్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ మణిదీప్ ఫెర్టిలైజర్స్ సిద్దేశ్వర ఆగ్రోస్ రేఖ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ మరియు శ్రీ చైతన్య ఫర్టిలైజర్స్ దుకాణాలలో సోదాలు నిర్వహించడం జరిగినదన్నారు.ఈ సోదాలలో భాగంగా ప్యారా క్వాటర్ డైక్లోరైడ్ అను గడ్డి మందును 38 లీటర్ల గడ్డి మందు వీటి విలువ సుమారు 24180 రూపాయలుగా ఉన్న ఈ స్టాక్ ను వెంటనే క్రయ విక్రయాలు నిలుపుదల చేస్తూ డి టెన్షన్ నోటీస్ ఇవ్వడం జరిగినది మరియు శ్రీ సిద్దేశ్వర ఆగ్రోస్ అను ఎరువులు దుకాణంలో అనుమతులు లేని ఎరువులను వివిధ రకాల కంపెనీలకు చెందిన అనుమతులు లేని ఎరువులను గుర్తించామని ఇందులో ప్రధానంగా యారా ఫెర్టిలైజర్స్ కంపెనీకి చెందిన వాటర్ సొలబుల్ ఫర్టిలైజర్స్ మరియు షణ్ముఖ కంపెనీకి చెందిన షణ్ముఖ అగ్రిటెక్ కంపెనీకి చెందిన టెర్మినేటర్ అనే మందును మరియు సిటీ కాంబో అను మందులనును ఆర్బిట్ ఓ.జి అనుమందును ఆర్బిట్ కంపెనీ చెందిన ఓ జి ఆర్బిట్ అనుమందును ఇతరత్రా అనుమతులు లేని కంపెనీ ఎరువులను క్రయవిక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు వీటిని 1352.5 కిలోల పొడిమందును 28.8 20 లీటర్ల నీటి మందుల ఎరువుల అమ్మకాలు జరుపుకుండా వెంటనే నిలుపుదల చేసామన్నారు.వీటిని జప్తు చేసి ఎరువులను పై అధికారికి నివేదిక పంపినట్లు అలాగే అనుమతులు లేకుండా అమ్ముతున్నటువంటి సిద్దేశ్వర ఆగ్రోస్ ప్రోప్రైటర్ కె రాఘవేంద్ర గారికి షో కాస్ నోటీసు జారీచేసి తగు కారణాలు తెలపాలని సరైన కారణాలు తెలుపని యెడల వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వివరాలు స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో ప్రదర్శన

**- నేడు గ్రామసభలు, సర్వే 24 వరకు సర్వే సమాచారంపై అర్జీల స్వీకరణ - మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**

ఉరవకొండ ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

**ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ఎస్) సమాచారాన్ని కుటుంబాల వారిగా మండలంలోని అన్ని స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మండల డిప్యూటీ పంచాయతీ అభివృద్ధి అధికారి (ఎస్జీఎస్‌డబ్ల్యూ) షేక్ మహమ్మద్ రఫీతో కలిసి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని స్వర్ణ గ్రామాల్లో జనాభా వివరాలు, సామాజిక-ఆర్థిక స్థితి, విద్య, ఉపాధి, గృహ పరిస్థితులు, ప్రాథమిక సౌకర్యాల లభ్యత, ఇంటి స్థితిగతులు, ఇతర సంక్షేమ అంశాలకు సంబంధించిన గృహ, పౌరస్థాయి సమాచారం సేకరణ నిమిత్తం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జరిగిందన్నారు. సర్వే సమాచారం మోత్తాన్ని ప్రతి స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో గురువారం నుంచి ప్రదర్శించడం జరుగుతోందన్నారు. ప్రజలు సమాచారాన్ని పరిశీలించి తప్పు ఒప్పులు సరిచూసుకోవాలన్నారు. 19వ తేదీన శుక్రవారం అన్ని స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో సర్వే సమాచారంపై గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. సమాచారంలో తప్పులు ఉంటే 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు అర్జీలు సమర్పించాలన్నారు. 26 వరకు అర్జీలు పరిశీలించి వాటిని సరిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# గుత్తి కోటలో 20న యోగాంధ్ర

**-మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా**

మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూన్ 18 ప్రభాతవార్త**

చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన గుత్తి కోటపై ఈనెల 20న యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. సంబంధిత అధికారులు, పట్టణ ప్రజలు తప్పనిసరిగా హాజరుకావాలని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గలిబిపల్లిలో ఎన్టీఆర్ వైద్య శిబిరం

**లేపాక్షి, జూన్ 18 ప్రభాతవార్త**

వైద్యశిబిరానికి హాజరైన దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని గలిబిపల్లి లో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ మొబైల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు "ఆరోగ్య రథం" ద్వారా ఈ సేవలు అందించారు. నిపుణులైన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వృద్ధులు, మహిళలు, రైతులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం చేరువ చేయడమే ధ్యేయమని నిర్వాహకులు తెలిపారు. తమ గ్రామంలో శిబిరం ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివశంకర, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో గ్రాండ్ ఎంబ్రాయిడరీ మిషన్ ఎగ్జిబిషన్

**పెనుకొండ జూన్ 18 ప్రభాతవార్త**

కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీరాములు

రాష్ట్ర బీసీ సంక్షేమం శాఖ మంత్రి సవితమ్మ సూచనలు మేరకు పెనుకొండ టీడీపీ కార్యా

03ATP18.qxd:03ATP18.qxd 19/06/26 11:32 PM Page 1



# అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోండి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ఎంపిడిఓ భాస్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా మినీ గోకుళం షెడ్డు నిర్మాణంలో జరిగిన అవినీతి, ఉపాధిహామీ పథకంలో కూలీలతో డబ్బులు డిమాండ్ చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను, వారికి సహకరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిపై సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ భాస్కర్‌కు వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడు తూ.. మండల వ్యాప్తంగా దాదాపు రెండు విడతల్లో 224 మి.నీ గోకుళం షెడ్లు పూర్తి అయ్యాయని, వాటన్నింటికీ బిల్లులు మంజూరు చేశామని, ఉపాధి హామీ అధికారులు తెలిపారని వాస్తవానికి వాటిలో 50శాతం కూడా మినీ గోకుళం షెడ్లు నిర్మించకుండా బిల్లులు అక్రమంగా మంజూరు చేయిం చుకు న్నారని తెలిపారు. కావున తక్షణమే మినీ గోకుళం షెడ్లపై విచా రణ చేయించి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ భాస్కర్‌ను కోరారు. ఉపాధి హామీ పథకం వర్క్రప్రం హోంలాగా అయిందని పనికి పోకుండా మస్టర్లు హాజరు వేయడం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెట్లు చేతివాటం ప్రదర్శించి " పని చేసిన వారికి పాలు-అరువు చెప్పిన వారికి ఆరు దుడ్లు" అన్న చందగా వ్యవహారం చేస్తూ ఇష్టాను సారంగా అవినీతికి పాల్పడుతున్నారన్నారు. కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు తమ అవినీతి సొమ్మును జిల్లా ఉపాధిహామీ సిబ్బందికి సైతం చెల్లిస్తున్నామని బహిరంగంగా చెప్పడం జరుగుతోందని వారిపైన కూడా క్షుణ్ణంగా ఎంక్వైరీ చేసి అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, చికెన్ బాషా, మునిస్వామి, రామసు బ్బారెడ్డి, ఆదినారాయణ, నాగరాజు, కోనప్ప, అనుము, లక్ష్మయ్య, గోవిందు, ఆదినారాయణ, మసూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అరాచక పాలనకు రెండేళ్లు

## ఏమి సాధించారని విజయోత్సవ సభలు నిర్వహిస్తారు - ఒక్క హామీ అయినా సక్రమంగా అమలు చేశారా?

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు నాగిరెడ్డి

పేరూరు నాగిరెడ్డి

అనంతపురం, జూన్ 18 (ప్రభాత వార్త బ్యూరో)

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వ అరాచక పాలన అంతా అవినీతిమయమేనని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కూటమి రెండేళ్ల పాలన పూర్తి పై నిర్వహిస్తున్న విజయోత్సవ సభలు ఏ ముఖం పెట్టుకొని నిర్వహిస్తారని ప్రశ్నించారు. పాలన రెండేళ్లు పూర్తి అవుతున్న కూడా టిడిపి ప్రభుత్వం ఒక్క హామీ కూడా సక్రమంగా నెరవేర్చలేదని అన్నారు. గంపెడ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం కనీసం ఒక్క పథకం కూడా ప్రజలకు చేరింది లేదన్నారు. రెండేళ్లు పాలనంతా కూడా ఆక్రమ అరెస్టులు ఆక్రమ కేసులు అరాచక పాలనతోనే సాగిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కొరబడి ఏ సమయంలో ఎవరిపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధించి దాడులు జరుగుతాయన్న భయంతో ప్రజలు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో రైతాంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం రైతులకు సరైన సమయంలో విత్తనాలు ఇవ్వలేని దుర్భర స్థితిలో ఉందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక పంటలు సాగు చేసే నాథుడు కరువయ్యారని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమై వారం కావస్తున్న కూటమి ప్రభుత్వం తల్లికి వందనం నిధుల జమకు కనీసం నేటికీ ఒక్క ఖచ్చితమైన తేదీని ప్రకటించకపోవడం బాబు అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. శాంతి భద్రతలు పర్యవేక్షించా ల్సిన పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అవడంతో శాంతి భద్రతలు కొరవడినా యన్నారు. రాష్ట్రంలో తనకు అనుకూలమైన మీడియాతో డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల మైండ్ ను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్య రంగాలు పూర్తిగా నిర్లక్ష్ యానికి గురయ్యాయని ప్రజలకి సరైన వైద్య సేవలు అందక ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రులలో సరియైన మందులు రోగులకు ఇవ్వలేని దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలలో అవినీ తి పెరిగి ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అందకపోవడం దారుణం అన్నారు. ఇన్ని సమస్యలతో రాష్ట్రం కొట్టుమిట్టాడుతుంటే కూటమి ప్రభుత్వ నేతలు మాత్రం రెండేళ్ల పూర్తి అయిన విజయోత్సవ సభలు నిర్వహించు కోవడం సిగ్గుచేటన్నారు. మిగి లిన మూడేళ్ల కాలాన్ని అయినా సక్ర మంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల ఆగ్రహానికి గురి కావద్దని హితువు పలికారు. ఉత్తమ పాలన అందిం చాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# తెలుగు దేశంపార్టీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

## - టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులు కొందరు బుధవారం తెలుగుదేశం పార్టీపై చేసిన తప్పుడు ప్రచారాలను మానుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు పేర్కొన్నారు. గురువారం టిడిపి నాయకులతో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీకి చెందిన రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ సచివాలయంలో కూర్చుని ఉండటాన్ని వైసిపి నాయకులు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు చేశారని, నిజానికి తన కుటుంబంలో తన కుమారుడికి ఓటు హక్కు రావడంతో అది చూసుకోవడానికి వెళ్లి అధికారుల సూచనల మేరకే అక్కడ కూర్చోవడం జరిగిందన్నారు. తాము సర్ ప్రక్రియను పారదర్శ కంగా నిర్వహించడానికి తమ సహకారం అందిస్తామని వారుపేర్కొన్నారు. ఇప్పటికైనా వారు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్య నిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, నాయీబ్రాహ్మణ కార్పోరే షన్ డైరెక్టర్ ఆదినారాయణ, టిడి పి జిల్లా అధికార ప్రతినిధి అనీ ల్‌కుమార్ యాదవ్, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, మాసుల్ చంద్రమోహన్, పెద్దన్న, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు అండగా జైకిసాన్ ఫౌండేషన్

## - ఏఆర్ఎస్ రేకులకుంట సహకారంతో హ్యాండ్ పుష్ సీడర్‌లు, సంకర సజ్జ విత్తనాల పంపిణీ

రైతులకు ఉపకరణాలను అందిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ జూన్ 18 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జైకిసాన్ ఫౌండేషన్ ప్రముఖ వ్యవసాయ పరిశోధనా కేంద్రంఅగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ (తిళిళీ రేకులకుంట)సయుక్త ఆధ్వర్యంలో వజ్రకరూరు మండలం, రూపానాయక్ తండాకు చెందిన గిరిజన రైతులకు అండగా నిలిచే అద్భుతమైన కార్యక్రమం నిర్వహించబడింది. కేంద్ర ప్రభుత్వ ఎస్.టి. ఉప ప్రణాళికలో భాగంగా అమలవుతున్న ఖిఅఖిల భారత సజ్జ పంట సమన్వయ పరిశోధన పథకంఖి కింద తండాకు చెందిన 12 మంది గిరిజన రైతులకు ఆధునిక సాగు పరికరాలైన హ్యాండ్ పుష్ సీడర్ (చేతితో నెట్టే విత్తన యంత్రాలు) అధిక దిగుబడినిచ్చే ఏపీహెచ్‌బీ126 సంకర సజ్జ రకం విత్తనాలని (ఒక్కో రైతుకు 2 కిలోల చొప్పున) ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఆర్ఎస్ రేకులకుంట కేంద్ర అధిపతి డాక్టర్ విజయశంకర్ బాబు, ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ నరసింహులు, డాక్టర్ లక్ష్మన్న, మరి యు డాక్టర్ భాస్కర్, డాక్టర్ నారాయణస్వామి హాజరై, రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. ఏఆర్ఎస్ కేంద్ర అధిపతి డాక్టర్ విజయశంకర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో, వర్షాభావ ప్రదేశాలలో సజ్జ వంటి చిరుధాన్యాల సాగు ఎంతో లాభదాయకమని పేర్కొన్నారు. ఇవి తక్కువ నీటితో, కరువును తట్టుకుని నాణ్యమైన దిగుబడిని ఇవ్వడమే కాకుండా, సమాజానికి అవసరమైన పోషకాహార భద్రతను అందిస్తాయన్నారు. గిరిజన రైతులు సాంప్ర దాయ పద్ధతు వీడి, ఇలాంటి ఆధునిక వ్యవసాయ పరికరా లను, ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసు కొని ఆర్థిక ంగా ఎదగాలని ఆకాంక్షిం చా రు. జైకిసాన్ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ వెనుక బడిన గిరిజన ప్రాంతాల రైతుల ఆర్థికాభివృద్ధి, వారి జీవనోపాధిని మెరుగుపరచడం చిరుధాన్యాల సాగును విస్తరించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విత్తనాలు నాటేందుకు కూలీల ఖర్చు తగ్గించే హ్యాండ్ పుష్ సీడర్‌లు గిరిజన రైతులకు ఎంతో శ్రమను, సమయాన్ని ఆదా చేస్తాయ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఏఆర్ఎస్ సిబ్బంది రూ పానాయక్ తండాకు చెందిన గిరిజన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బి.యాలేరు గ్రామంలో ఖేత్ బచావో అభియాన్

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో

ఆలమూరు గ్రామం వద్దగల ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గురు వారం కళాశాల అసోసియేట్ డీన్ డా.బి.రవీంద్రనాథ రెడ్డి, డా.ఎం. రామ కృష్ణ, సీనియర్ అధ్యాపకులు, బోధన సిబ్బందితో పాటు విద్యార్థులు బి.యాలేరు గ్రామం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ఎల్‌నినో ప్రభావం గురించి వివరిస్తూ వ్యవసాయ భూములను రక్షించడానికి, నేల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, సహజ/సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్స హించడానికి ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం చేపట్టిన ఒక ప్రతిష్టాత్మక ప్రచారం అని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని కాపాడ టం దీని ముఖ్య ఉద్దేశ్యం అని రైతులకు తెలియజేశారు. వాతావరణంలో మార్పుల కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, అందుకు అనుగుణంగా కంది, ఆముదం వంటి పంటలు వేయాలని అవగాహన కల్పించారు. యాలేరు గ్రామంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసి రైతులకు భూసార పరీక్ష, సుస్థిర వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు.

# సర్ పై ప్రతి నాయకుడు ప్రజలు అవగాహన కలిగి ఉండాలి.

## ఎంపీటీసీ మహబూబ్ బి, సాదిక్ వలి.

సర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ మహబూబ్ బీ.

అనంతపురం రూరల్, జూన్ 18 ప్రభాతవార్త

ఎన్నికలఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తున్న సర్ పై పంచాయతీలోని ప్రతి వైస్సార్సీపీ నాయకుడు, కార్యకర్త, గ్రామ ప్రజలు అవగాహన కలిగి ఉండి ఎవరి వార్డులో వారు ఓట్లను చూసుకోవాలని ఎంపీటీసీ మహబూబ్ బి, వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, ఎంఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ 33 వ డివిజన్ లో సర్ కార్యక్రమంలోవైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు బి యల్ ఓ అండ్ బి యల్ ఏ లతో కలిసి 33వ బూత్ బి యల్ ఏ పరంధా మ,ఎనిమిషన్ ఫారం డోర్ టూ డోర్ వెళ్లి ఇవ్వడంతో పాటు ఓటుని ఏవిధంగా కాపాడు కోవాలో వివరించడం జరిగింది. భార త దేశ పౌరునిగా ఓ టు మన హక్కు ఓటు హక్కుని పంచా య తీలోని ప్రతి ఒక్క ఓటరు కాపాడుకోవాలని తెలిపారు.

# బీసీల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం : సాకే నరేష్

మాట్లాడుతున్న సాకే నరేష్

అనంతపురం కల్చరల్, జూన్ 18 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా బీసీలకు చేసింది ఏమి లేదని నిధులు లేని బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల నియామకం తప్ప ఏమి చేయలేదని పేర్కొన్నారు. అదేవిధంగా ఇచ్చిన హామీలలో 50ఏళ్ళు దాటిన వారికి పెన్షన్, నిరుద్యోగ భృతి, 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు, ఆదరణ పథకం అమలు తో పాటు పేదలను పూర్ టు రిచ్ చేస్తానని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయలేదని తెలిపారు. హామీల అమలు కోసం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణస్వా మి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు మధు, సహాయకార్యదర్శి కదిరిప్ప, మురళి, వెంకటేష్, రామ్మోహన్, లింగమయ్య, శ్రీరాములు, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ కార్యదర్శికి సత్కారం

గ్రంథాలయ కార్యదర్శిని సత్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె.శివప్రసాద్‌ను పలువురు కవులు ఆత్మీయంగా సత్కరించారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో గురువారం మర్యా దపూ ర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆయ నను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని కవులు రచయితలను ప్రోత్సహించాలని కోరారు. సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# అనధికకర మద్యం షాపు ల పై కేసుల నమోదు

అనంతపురం వైద్యం జూన్ 18 ప్రభాతవార్త

అనంతపురం ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనధికారిక మద్యం షాపుల పై అనంతపురము స్టేషన్ సిబ్బంది, ఎన్విరాన్మట్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి విస్కృత దాడులు చేసి కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో కక్కలపల్లి కాలనీకి చెందిన శంకర్ రెడ్డి వద్ద 8 మద్యం బాటిళ్లు, అలాగే సోములొడ్డి గ్రామం నందు శ్రీశైలం ఈడిగ చైతన్య గౌడ్ వద్ద 15 మద్యం బాటిల్లో , రామాంజనేయులు అనే వ్యక్తి వద్ద 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని మూడు కేసులు నమోదు చేశామని,. అలాగే అనంతపురం పట్టణం నందు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఎస్ హరీష్ పి మహబూబ్ బాషా అనే ఇద్దరు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనధికారికంగా మద్యం అమ్మకాలు జరిపిన బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె అన్నపూర్ణ,ఎస్.ఐ. జాకీర్ హుస్సేన్, హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం

## - ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జీ. సంతోష్ కుమార్

మాట్లాడుతున్న జీ.సంతోష్ కుమార్

అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తికావస్తున్నా ఎన్నికల సమయంలో ఉద్యోగులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జీ.సంతోష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్సీ సమస్యలు, ఖాళీ పోస్టుల భర్తీ, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి కీలక అంశాలపై ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. అదేవిధంగా, నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాల హామీలు, నిరుద్యోగ భృతి, పారదర్శక నియామకాలు వంటి వాగ్దానాలు అమలు కాకపోవడంతో లక్షలాది మంది యువత తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నా రు. రాష్ట్ర ప్రభు త్వం వెంటనే ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై దృష్టి సారించి ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేకపోతే ప్రజలే తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని జీ. సంతోష్ కుమార్ హెచ్చరించారు.

# టిడిపి నేతలు పై కేసు కొట్టివేత

కేసు కొట్టి వేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న టిడిపి నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వంలో దళిత వర్గాలకు ఇళ్ల పట్టాలను రద్దు చేశారని తెలుగుదేశం పార్టీ నేతలు గతంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అప్పట్లో ఉన్న వన్ టౌన్ పోలీస్ అధికారులు గత ప్రభుత్వ పెద్దలకు భయపడి అనవసరంగా లేనిపోని సెక్షన్లు పెట్టి-2019లో కేసు నమోదు చేశారని టిడిపి నేతలు తెలిపారు. జిల్లా న్యాయస్థానము ఏడు సంవత్సరాల క్రితం తాము టిడిపి నేతలు కలిసి శాంతియుతంగా ధర్నా చేస్తే పోలీస్ అధికారులు కేసు నమోదు చేశారని చివరికి న్యాయమే గెలిచిందని తెలిపారు. కేసు నమోదైన వారిలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి నేతలు సుధాకర్, విద్యార్థినేత అమర్ యాదవ్, దేవుళ్ళ మురళి, రమణ, నరసింహులు, బండి నాగ, తిమ్మప్ప, రాఘవ, చంద్రాయుడు, మరొక నలుగురు పైన కేసు కొట్టేసినట్లు తెలిపారు.

# ఘనంగా సాయినాథుని పల్లకి సేవ



సాయి బాబాను అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూన్ 18 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయి మందిరములో గురువారం సాయినాథుని పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం షిరిడిసాయిబాబాకు అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చనలతో పాటు మధ్యాహ్న హారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# లైబ్రరీ సైన్స్ సర్టిఫికేట్లపై అవాస్తవ ప్రచారాలను ఖండిస్తున్నాము

అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త

కొన్ని విశ్వవిద్యాలయాలు జారీ చేసిన లైబ్రరీ సైన్స్ సర్టిఫికేట్లను సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్‌లలో "ఫేక్"గా పేర్కొంటూ చేస్తున్న ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జీ, జిల్లా అధ్యక్షులు కటిక జయరాం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. చర్చలో ఉన్న సర్టిఫికేట్లు అన్నీ విశ్వవిద్యాలయాలు అధికారికంగా జారీ చేసినవే. వీటి గుర్తింపు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ నిబంధనలపై కేవలం పరిపాలనా పరమైన ప్రశ్నలు మాత్రమే ఉన్నాయి తప్ప ఇవి నకిలీవి కావు అన్నారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జడిగ్రీ, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు ప్రారంభం

అడ్మిషన్లు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరానికిగాను డిగ్రీ మొదటి సంవత్సరం ఆన్లైన్ అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 15, 2026 నుండి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మశ్రీ తెలియజేశారు. డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులు కళాశాల ఆవరణలోని అడ్మిషన్ డ్రైవ్ సెల్‌ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక సహాయ కేంద్రం, వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో అప్లికేషన్ పూర్తి చేయడానికి, విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించేందుకు కళాశాల క్యాంపస్లో ఒక ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్లికేషన్ పూరించే విధానంలో వచ్చే సందేహాలను ఇక్కడి నిపుణులు నివృత్తి చేస్తారన్నారు. మూడేళ్ల సాధారణ డిగ్రీతో పాటు యు.జి. ఆనర్స్, కోర్సులలో అందుబాటులో ఉన్న మేజర్, మైనర్, సబ్జెక్టుల ఆప్షన్ల గురించి ప్రతి విభాగపు అధ్యాపకులు, మీకు పూర్తి అవగాహన, స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తారన్నారు. కావున అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరగా కళాశాలలోని అడ్మిషన్ డ్రైవ్ సెలను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యార్థులు యోగాను భాగస్వామ్యం చేసుకోవాలి

## - చిరంజీవిరెడ్డి

విద్యార్థులతో యోగా చేయిస్తున్న శిక్షకులు

అనంతపురం సిటీ, జూన్ 18 ప్రభాతవార్త

విద్యార్థులు యోగాని తమ దైనందిక జీవితంలో భాగస్వా మ్యం చేసుకోవాలని ఎరా విద్యా సంస్థల అధినేత చిరంజీ విరెడ్డి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 10 రోజుల పాటు ఎరా ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ఎరా విద్యా సంస్థల అధినేత చిరంజీ విరెడ్డి శిక్షకులు గోపినాథ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పిస్తూ యోగా విన్యాసాలను వివరించారు. కళాశాలల వ్యవస్థా పకులు చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ.. యోగా వల్ల విద్యార్థుల్లో మానసిక స్థైర్యం పెంపొంది ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యోగా, ఆసనాల పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ వినూత్న రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రత్యూష గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సవరణ ద్వారా టెట్ మినహాయింపు కల్పించాలి - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 18 ప్రభాతవార్త

ఆర్‌టిఈ చట్ట సవరణ ద్వారా 2010 టెట్ నోటిఫికేషన్‌కు ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులను టెట్ తప్పనిసరి ఉత్తీర్ణత నుండి మినహాయింపు కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ ద్వారా భారత ప్రధానమంత్రికి, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్య

04ATP18.qxd:04ATP18.qxd 19/06/26 11:02 PM Page 1



## సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురు వారం ఆమె మండల కేంద్రంలోని దర్గా వద్ద కమ్యునిటీ హాల్‌లో నిర్వహించిన సర్‌పై అవగాహన సదస్సు కు ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు, టిడిపి క్లస్టర్, టిడిపి ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లతోపాటు మండల ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొని సర్ కార్యక్రమం విధులు, బాధ్యతల గురించి నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించారు. అనంతరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఉమ్మడి జిల్లా ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు ఆలం నరసనాయుడు, టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, నియోజకవర్గ సర్ పరిశీలకులు డేగల కృష్ణమూ ర్తి, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినా రాయణ, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, బిసి బాబు, మాసుల్ చంద్రమోహన్, కోయగూర పెద్దన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

హాజరైన టిడిపి మండల కన్వీనర్ అనుబంధ విభాగ సభ్యులు

## పబ్లిక్ పర్పస్ స్థలాలపై సమగ్ర వివరాలతో నివేదిక అందించండి..!

**- 1995 నుంచి 2024 వరకు రూ.కోట్లు విలువచేసే స్థలాల కేటాయింపులు - నిబంధనలు పాటించకుండా కేవలం తీర్మాణాలతోనే ఇవ్వడం చట్టం విరుద్ధం - త్వరలో నాటి పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు నోటీసుల జారీ - ఉరవకొండలో పబ్లిక్ పర్పస్ స్థలాల పరిశీలనలో డీపీవో టి.నాగరాజు నాయుడు**

ఉరవకొండ, జూన్ 18 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ సంస్థలు, వ్యక్తులకు కేటాయించిన పబ్లిక్ పర్పస్ స్థలాలపై సమగ్ర వివరాలతో త్వరగా నివేదిక అందజేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) టి.నాగరాజు నాయుడు స్థానిక అధికారులను ఆదేశిం చారు. గుంతకల్లు డీఎల్‌డీవో తేజోష్ణతోపాటు ఉరవకొండ పట్టణం లోని నిబంధనలకు విరుద్ధంగా కేవలం పంచాయతీ తీర్మాణాలతో కేటాయించిన పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాలు, అక్కడ నిర్మించిన భవనాలను ఆయన పరిశీలించారు. అంతకు ముందు డీపీవో స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాల కేటాయి ంపులు, లోకాయుక్త కేసు, పారిశుద్ధ్యం తదితర అం శాలపై పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, డీప్యూటీ ఎంపీ డీవో ఎం.సతీష్‌కుమార్, పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీతో సమావేశం నిర్వహించి చర్చించారు.

ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో డీపీవో టి.నాగరాజు నాయుడు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచ యతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కేవలం పం చాయతీ తీర్మాణాలతో వందల కోట్ల రూపాయలు విలువచేసే పబ్లిక్ పర్పస్ స్థలాలను కేటాయిం చడంపై లోకాయుక్తలో కేసు నమోదు అయిందన్నారు. సమగ్ర విచా రణ జరిపి వాటిని స్వాధీనం చేసుకోవాలని లోకాయుక్త, పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ ఉత్తర్వులు ఉండటంతో ఇటీవలి కాలంలో విచారణ జరిగిం దన్నారు. 1995 నుంచి 2024 వరకు సంస్థలు, వ్యక్తులకు కోట్ల రూపాయలు విలువైన స్థలాలను కేవలం పంచాయతీ తీర్మాణాలతో కేటాయిం చారని నిర్ధారణ అయి ందన్నారు. పంచాయ తీలకు స్థలాలు కేటాయించే హక్కు ఉండదని కేవలం ప్రతిపా దనలు మాత్రమే పంపాలని, కమీషనర్, కలెక్టర్ ఆమోదం తప్పని సరిని అయితే ఇక్కడ అలా జరుగలేద న్నారు. నాటి నుంచి నేటి వర కు తీర్మాణాలతో స్థలాలు కేటా యించిన సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులకు త్వరలో నోటీసులు జారీ చేసి వివరణ కోరుతామన్నారు. ఇప్పటి వరకు అధికారులు సమర్పించిన నివేదిక లో స్పష్టత లేనందున సమగ్ర వివరాలతో మరొక నివేదిక తెప్పిం చుకొని ఆపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పబ్లిక్ పర్పస్ స్థలాలపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని డీపీవో వివరించారు. పబ్లిక్ పర్పస్ స్థలాలు క్రయ విక్రయాలు జరుగకుండా వాటి సర్వే నంబర్లు, వివరాలను స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందజ ేస్తామన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని, ఇంటింటికీ తడి, పొడి చెత్త సేకరణ పకడ్బందీగా జరుగాలని, ఎస్‌డబ్లూ యీసీ కేంద్రాల్లో సం పద సృష్టి జరుగాలని ఆయన అధికారులకు ఈ సందర్భంగా సూచించారు.

ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయం, కళ్యాణ మండపం పరిశీలిస్తున్న డీపీవో టి. నాగరాజు నాయుడు, డీఎల్‌డీవో తేజోష్ణ

డీపీవో నాగరాజు నాయుడుకు పంచాయతీ స్థలాల గురించి వివరి స్తున్న డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్‌కుమార్

## నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలి...!

**ధర్మవరంలో విత్తనశుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,పరిటాల శ్రీరామ్**

ధర్మవరం, జూన్ 18, ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని శ్రీ సాయి సీడ్స్ మరియు విజేత అగ్రిటెక్ వేరుశ నగ విత్తన ప్రాసెసింగ్ కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, పరిటాల శ్రీరామ్ గురువారం పరిశీలించారు.రాబోయే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు సరఫరా చేయనున్న వేరుశనగ విత్తనాల లభ్యత, నాణ్యత, మరియు ప్రాసెసింగ్ ప్రక్రియలను వారు క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు నాణ్యమైన, మొలకశాతం బాగున్న విత్తనాలను మాత్రమే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. విత్తన శుద్ధి (సీడ్ ట్రీట్మెంట్ ) సక్రమంగా జరిగేలా చూడాలని, పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. స్టాక్ రిజిస్టర్లను నిశితంగా పరిశీలించిన కలెక్టర్, నిల్వల వివరాలపై అధికారులకు పలు సూ చనలు చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్ గారు,ఏపీ సీడ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ సు బ్బయ్య గారు, జిల్లా వ్యవ సాయ అధికారి శ్రీ ఎస్ సి నా రాయణ నాయక్ గారు ,ఏ డి ఏ ధర్మవరం శ్రీ లక్ష్మాన ాయక్ గారు , ఏపీ స్టేట్ సీడ్ కార్పొరే షన్ డైరెక్టర్ శ్రీ కాట మయ్య గారు, తాసిల్దార్ ధర్మ వరం శ్రీ దేవరాజు గారు,ప్లాంట్ సూ ర్వైజింగ్ ఆఫీసర్ శ్రీమతి సైలకుమారి(ఏడిఏ) ,అబ్దుల్ అలీ( ఏవో) ఏఈఓ జగదీష్ ,మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ప్లాంట్ యజ మానులు శ్రీ రమణారెడ్డి,శ్రీ కొండారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

విత్తన శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, పరిటాల శ్రీరామ్

## సర్ పేరుతో టిడిపి దొడ్డిదారిన ఓట్లు తొలగించాలని చూస్తోంది - మాజీ మంత్రి సాకే శైలజానాథ్

శింగనమల, జూన్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యాలయంలో రాజకీయ నాయకుడు అధికారుల స్థానంలో కూర్చుని సర్ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. శింగనమల మండల కేంద్రంలో టిడిపి నాయకుడు సర్ కార్యక్రమంలో నేరుగా జోక్యం చేసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన తెలుగుదేశం పార్టీ దుశ్చర్య లపై ఎన్నికల డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందించి, అనంతరం ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారిని నిలబెట్టి రాజకీయ కార్య కర్త ఎన్నికల ప్రక్రియను నిర్వహించడం ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధ మని ఎన్నికల వ్యవస్థ నిష్పక్షపాతంపై ప్రజల్లో అనుమానాలు కలిగించేలా తెలుగుదేశంపార్టీ వ్యవహరి స్తోందన్నారు. అధికారుల కుర్చీల్లో కూర్చుని ఓటర్ల జాబితాలో జోక్యం చేసుకోవడం అత్యంత అనుచితమని, ఓటర్ల జాబితాలో ఉన్న పేర్లను తొలగించడం, అనుకూలమైన వారి పేర్లను చేర్చడం వంటి వాటిపై తనకు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఈ ఘట నకు సంబంధించిన అధికారులను వెంటనే పక్క పెట్టి వారిపైన సమగ్ర విచా రణ జరిపించాలన్నారు. సర్ ప్రక్రియలో జోక్యం చేసుకున్న టిడిపి నాయ కుడిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని ఆయన అన్నారు. ఎన్నికల జాబితాల ప్రక్రియను టిడిపి శాసించే పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోందని, యాప్‌ల పేరుతో ప్రతిపక్ష ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతోం దని అనుమానాలు ఉన్నాయ న్నారు. సర్ ప్రక్రియలో రాజకీ య జోక్యం అంటే రాజ్యాంగాన్ని, ఎన్నికల వ్యవస్థను అవమాన పర్చడమే వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఆలమూరు పరందామరెడ్డి, బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎం.వీరాంజినేయులు, డా.రిత్విక్ కుమార్, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పిటిసి నీలం భాస్కర్, భాస్కర్‌రెడ్డి, బెస్త గోపాల్, మహేశ్వర్‌రెడ్డి, దాసరి వెంకటరమణ, బండి శ్రీనివాసులు, ముని కుమార్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల డిటికి వినతిపత్రం అందిస్తు న్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి డా.సాకే శైలజానాత్

## అనంత అభివృద్ధి అంకెల్లో కాకుండా ఆచరణలో చేసి చూపించండి

**- అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే**
**- వైసిపి అనుబంధ సంఘాల నేతల విమర్శ**

అనంతపురం సిటీ, జూన్ 18 ప్రభాతవార్త

అనంతపురం నగర అభివృద్ధిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సెన్సేక్స్ తరహాలో రోజుకొక అంకె చెబుతున్నారని, అంకెల్లో కాకుండా ఆచరణలో నగరాభివృద్ధి చేపట్టాలని వైసిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ సూచించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు నరసింహులు, ఎస్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్‌లు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో కూటమి నేతలు సూపర్-6 పేరిట హామీలను ఇచ్చి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయినా ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. ఏ ఒక్క సంక్షే మాన్ని అందించకున్నా సుపరిపాలన అంటూ వారంతట వారే చెప్పుకుం టున్నారని విమర్శించారు. అనంతపురం నగరంలో వైసిపి హయాంలో నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కనిపిస్తున్నాయి తప్పా రెండేళ్లలో చేపట్టిన ఒక్క పని కూడా కనిపించకపోగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాత్రం ఒక్క రోజు రూ.130 కోట్లు, మరో రోజు రూ.180కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పుకోవడం హాస్యా స్పంద మన్నారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ.. జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీల సంక్షే మాన్ని పూర్తిగా విస్మరిం చారన్నారు. జిల్లాలో దళితులపై దాడులు, ఆకృత్యా లు జరుగు తున్నా జిల్లాకు చెందిన దళిత ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, బండా రు శ్రావణిశ్రీలు వాటిపై తప్ప అన్ని విషయాలపైన మాట్లాడుతు న్నారని విమర్శించారు. రెండేళ్లలో అనంతపురం లోజరిగిన అభివృద్ధి ఏదైనా ఉందంటే హనీ ట్రాప్, భూదందాలు, బెల్టు షాపులు మాత్రమేనని విమర్శించారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ.. కూటమి నేతలు రెండేళ్ళలో చేసింది ఏమీ లేకపోయినా సెల్ఫ్ డబ్బా మాత్రం కొట్టుకుంటున్నారన్నారు. రెండు ఏళ్లల్లో అమలైంది ఏమైనా ఉందంటే రెడ్ బుక్ రాజ్యాంగం మాత్రమే అని విమర్శించారు. ఎస్టీ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేశారని ఆయన మండి పడ్డారు. సమావేశంలో మైనార్టీ విభాగం నగర కార్యదర్శి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్

## ఈనెల 25 న టి.బి . డామ్ కొత్తగేట్లు ప్రారంభం

**( మొదటి పేజీ తరువాయి )** ఇతర ప్రము ఖులు ఒకేసారి ఈ కార్యక్రమానికి హాజరవుతు న్నారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విజయ నగర, కొప్పళ జిల్లా అధికారులు ఏర్పాట్లు ఇతర పనులతో బిజీగా ఉన్నారు. హుసపేటె, కొప్పళ నుంచి టీబీడ్యాంకు వెళ్లే అన్ని రోడ్లకు మరమ్మతులు జరుగుతున్నాయి.. ఎట్టికేలకు టీబీ డ్యాంకు 33 కొత్త గేట్లు బిగించడం పూర్తిగా అవడంతో అనంతపురం, కర్నూలు జిల్లా రైతులు ఆనందంతో ఉన్నారు. జలాశయం పైభాగంలో మంచి వర్షాలు రావాలని, డ్యాం నీటితో నిండిపోవాలని రైతులు ఆశిస్తున్నారు.

## భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం ఇస్తాం

**- పేరూరు ప్రాజెక్టు పరిశీలన సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హామీ**
**- ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌తో కలిసి నియోజకవర్గంలో విస్తృత పర్యటన**

రామగిరి, జూన్ 18 ప్రభాతవార్త

పేరూరు ప్రాజెక్ట్‌కు నీరంది ంచే పరిటాల రవీంద్ర సాగునీ టి పథకం కాలువ కోసం భూములిచ్చిన ప్రతి రైతుకు త్వరలోనే పరిహారం అంది స్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపా రు. గురువారం ఆయన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌తో కలిసి రామగిరి, కనగానపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ చెరువు మరమ్మతులకు ఇప్పటికే రూ.86లక్షలు విడుదల చేయగా.. ఈ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. గతంలో చెరువు కట్ట తెగి పొలాలకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా..ఉపాధి హామీ పథకం కింద అక్కడ పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతు శ్రీనాథ్ సాగు చేసిన వేరుసెనగ పంటను పరిశీలించారు. పంట ఎప్పుడు వేశారు.. ప్రస్తుతం ఎలా ఉంది.. దిగుబడి ఎంత వస్తుందన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు (పేరూరు ప్రాజెక్ట్) వరకు జరుగుతున్న 54కిలోమీటర్ల పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను పరిశీలించారు. వేపకుంట గ్రామ సమీపంలోని 32.2వ కిలోమీ టర్ వద్ద పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్థానిక రైతులు పాల్గొన్నారు. తర్వాత భానుకోట గ్రామ సమీపంలోని 30.6వ కిలోమీటర్ వద్ద అక్విడెక్ట్ పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. భూములిచ్చిన రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి పేరూరు ప్రాజెక్టు వద్దకు, రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి రామగిరి మండలం దుబ్బార్ల పల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాగునీటి కొరత తీర్చడానికే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువను చేపట్టారన్నారు. ఈ పనులు ఇప్పటికే 30శాతం పూర్త య్యాయని.. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం తొందర్లోనే అందుతు ందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 30వేల ఎకరాలకు నీరు అందుతుందని.. అందుకే దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు చెప్పా రు. అయితే ప్రాజెక్టు కోసం 2వేల ఎకరాలు అవసరం ఉందని.. ఇప్పటి వరకు 750ఎకరాలు మాత్రమే సేకరణ జరిగిందన్నారు. రైతులు ముం దుకొ చ్చి భూములు ఇవ్వాలని కోరారు. అలాగే డ్రిప్ కు ఎలాంటి కొరత లేదని గత ఏడాది 14వేల హెక్టార్లకు ఇచ్చామని.. ఈ ఏడాది 15వేల హెక్టార్లకు ఇస్తామని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లా డుతూ.. ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ నుంచే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు 804కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. కానీ గత ఐదేళ్ల వైసీపీ ప్రభు త్వం వలన పనులు ముందుకు సాగలేదని.. భూమిలిచ్చిన రైతు లకు పరిహా రం కూడా ఇవ్వలేదన్నారు. ఇన్నేళ్లైనా రైతులు ఎక్కడా ఆగ్రహి ంచకుండా ఓపిగ్గా ఉన్నందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామ న్నారు. కచ్చితంగా రైతులందరికీ పరిహారం ఇప్పిస్తామని.. త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి.. పరిటాల రవీంద్ర కల సాకారాన్ని చేస్తామని చెప్పారు.

**రైతులుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్..** రామగిరి, కనగానపల్లి మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మ వరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైతులుగా మారారు. కనగానపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన రైతు ఈడిగ వన్నూరప్ప వ్యవసాయ పొలంలో విత్తనం వేస్తూ రైతులుగా కనిపించారు. కలెక్టర్, శ్రీరామ్ తలపాగా చుట్టి.. పొలంలోకి దిగారు. వారిద్దరూ విత్తనం గొర్రు తోలగా ఎమ్మెల్యే సునీత ఆముదం విత్తనం వేశారు. రైతులు, అధికారులంతా దీనిని ఆసక్తిగా చూశారు. అనంతరం డీపీఎం లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో నసనకోట, గంగంపల్లి గ్రామాల్లో నిర్వహించిన పెళ్లైజేషన్ పీడీఎంఎస్ సోయింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు శ్రీరాములు 5ఎకరాల్లో పెల్లైజెడ్ సోయింగ్ డెమో నిర్వహించారు. రైతులకు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులుకు చక్కటి పరిష్కారంగా పేలిటైజేడ్ పీడీఎంఎస్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనంతరం రైతు లక్ష్మి పొలంలో 5 ఎకరాలలో పీడీఎంఎస్ సోయింగ్ చేశా రు. ఆముదం, అనుములు, కందులు, సజ్జలు, అలసందలు, గోరుచిక్కుడు వంటి 25 రకాల బయోడైవర్సిటీ విత్తనాలకు బీజామృతంతో విత్తనశుద్ధి చేసి బంకమట్టి, ఘన జీవామృతం, బూడిదతో పెలిటైజెషన్ చేసిన విత్తన గుళికలు ఘన జీవామృతంతో కలిపి విత్తారు. రైతులంతా ప్రకృతి వ్యవ సాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆ తర్వాత రామగిరి మం డలం నసనకోట ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ముత్యాలమ్మ మహిళా శక్తి స్టీల్ రెంటల్స్ (భర్తన్ (స్టీల్) బ్యాంకు)ను ప్రారంభించారు. ప్లాస్టిక్ పేట్లు, గ్లాసుల స్థానంలో వీటిని వినియోగించేందుకు దీనిని తీసుకొచ్చారు. ప్లాస్టిక్‌ను రూపు మాపే విధంగా స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించడం కోసమే దీనిని ప్రారంభించినట్టు చెప్పారు. ఇటీవల మనం తినే ప్రతి ఆహారాన్ని ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకుంటున్నారని.. ఇది భవిష్యత్ లో తీవ్రమైన ప్రభావం చూపుతుందని కలెక్టర్ అన్నారు. కేవలం క్యాన్సర్ వంటివే కాకుండా జెన్యు పరంగా వచ్చే లోపాలు కూడా ఉంటాయన్నారు. అందుకే వీటి స్థానంలో స్టీల్ పాత్రలు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. నసనకోట ముత్యాలమ్మ ఆలయానికి ప్రతి వారం వేలాది మంది భక్తులు వస్తుంటారని.. వారు తినేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు ఎక్కడపడితే అక్కడ వేయడం వలన ఇక్కడి వాతావరణమే దెబ్బతిం టోందన్నారు. ప్రస్తుతం వాటిని పూర్తిగా పక్కన పెట్టి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, సిల్వర్ వంట పాత్రలు వినియోగించాలన్నారు. ఇక్కడ దుకాణాదారులు, గ్రామస్థులు మహిళలకు సహకరించాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శిం చారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, ఇందులో ఎమ్మెల్యే సునీత కృషి, ప్రోత్సాహాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ కంటే ధీటుగా పాఠశాల ఉందన్నా రు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే సునీత ఆటలు ఆడారు. చల్లని సాయంత్రం వేళ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినిలు అంతా కలిసిపోయి క్రీడల్లో పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పరిటాల సునీత

విద్యార్థులతో కలెక్టర్ శ్యామ్ ప్రసా ద్, ఎమ్మెల్యే పరిటాల సునీత

పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## దాచేసి..దోచేశారంటూ నాటకం..?

యాడికి(తాడిపత్రి), జూన్ 18, ప్రభాతవార్తః

అన్నదమ్ముల మధ్య మనస్పర్థలతో నాట కీయ ఫక్కీలో జరిగిన చోరీ పోలీసు లకు ముచ్చ మటలు పట్టించిన వైనం గురువారం యాడికి మండలం చందనలో చోటు చేసుకుం ది. చంద న-రాయలచెరువు ప్రధాన రహదారి పక్కన ఉన్న పెద్ద యల్లారెడ్డి ఇంటిలో 36 తులాల బంగారం, రూ. 4 లక్షల నగదు చోరీకి గురైన ట్లు వదంతులు రావడంతో పోలీ సులు అప్రమత్త మయ్యారు. సీఐ శ్రీనివాసులు సంఘటన జరిగి న ఇంటి సమీపంలోని ప్రజలను సమీకరించి విచారించారు.

పట్టపగలే జనసంచారం ఎక్కువగా ఉన్న రోడ్డుపక్కనే ఇంత పెద్ద చోరీ జరిగిందనే విషయం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారి ంది. పోలీసులు ఈ సంఘటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని క్షుణ్ణంగా పరిశీ లించి విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్‌ను, క్లూస్ టీమ్‌ను రప్పించి వరుసగా ఉన్న ముగ్గురు అన్నదమ్ముల ఇళ్లలో నిశితంగా సోదాలు నిర్వహి ంచారు. పెద్ద యల్లారెడ్డి పనిమీద బయటికి వెళ్లడం, అతని భార్య తాడి పత్రికి తన కూతురును కాలేజీలో వదిలిరావడానికి వెళ్లడంతో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఈ చోరీ జరిగినట్లు వార్తలు రావడంతో ఆ సోదరుల ఇళ్ల మీద నే పోలీసులు దృష్టి సారించారు. టైగర్ పేరు గల డాగ్ అన్నదమ్ములైన వెంకట్రామిరెడ్డి, పెద్ద యల్లారెడ్డి ఇళ్లలోనే సంచరించడంతో పోలీసుల అను మానం బలపడింది. వెంకట్రామిరెడ్డి ఇంటిలోని సంచుల మధ్యన ఉంచి నగలు, నగదు సంచి క్లూస్ టీమ్‌కు లభించినట్లు, ఇదేమని అడిగితే తమకు తన తమ్ముడు పెద్దయ ల్లారెడ్డి భార్యనే ఇచ్చి దాచి ఉంచమనిం దని వెంకట్రా మిరెడ్డి అంగీకరించినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు విశ్వసనీయ సమా చారం. అన్నదమ్ములైన పెద్ద యల్లారెడ్డికి, చిన్న యల్లారెడ్డి కి ఉన్న మనస్ప ర్థల కారణంగా చిన్న యల్లారెడ్డి మీదకు నేరం నెట్టాలనే ఉద్దేశంతోనే వెంకట్రా మిరెడ్డ